రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు పోరాటం



మల్లాపూర్: మండల కేంద్రంలో రైతులతో కలిసి నినాదాలు చేస్తున్న రైతు ఐక్య వేదిక నాయకులు

- 24న చలో అసెంబ్లీ ముట్టడి
- పార్టీలకతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి

మల్లాపూర్/కథలాపూర్, మార్చి 19: రైతులందరికీ పంట రుణ మాఫీ అయ్యే వరకు సమష్టిగా పోరాటం చేస్తామని రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో పంట రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న అన్నదాతలతో కలిసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు మల్లాపూర్ మండలం మొగిలిపేట, మల్లాపూర్, కథలాపూర్ మండలం సిరికొండ, భూషణరావుపేట, కథలాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన రైతులతో సమావేశమయ్యారు. ఆయా చోట్ల పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని రైతులు పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, నాయకులు మురళీధర్‌రెడ్డి, డబ్బ రమేశ్‌రెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాటిపల్లి ఆదిరెడ్డి, వనతడపుల నాగరాజు, కొమ్ముల జీవన్‌రెడ్డి, కల్లెం మహిపాల్‌రెడ్డి, కాసారపు భూమారెడ్డి, న్యావనంది లింబారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, భూక్యా గోవింద్‌నాయక్, బండి లింగస్వామిగౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఎలాల జీవన్‌రెడ్డి, బద్ధం మహేందర్‌రెడ్డి, గడ్డం రాజారెడ్డి, వినోద్‌రావు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, దేవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల: ఓటరు నమోదు ప్రక్రియపై అధికారులు, ఆయా పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ బీ సత్యప్రసాద్
- విద్యాశాఖ అధికారులతో సమీక్ష

జగిత్యాల, మార్చి 19: జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన జిల్లా విద్యాధికారి, చీఫ్ సూపరింటెండెంట్లు, వెహికల్ ఇన్‌చార్జులు, సిట్టింగ్ స్క్వాడ్‌లు, ప్రిన్సిపాళ్లతో పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 67 పరీక్ష కేంద్రాల్లో 11,865 మంది విద్యార్థులు, బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల తరలించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో రాము, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు నమోదు ప్రక్రియ

జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ పక్కాగా చేపడుతున్నట్లు కలెక్టర్ బీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని పార్టీల ప్రతినిధులు, ఆర్డీవోలతో ఆయన ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల వివరాలు పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఓటరు నమోదు ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫాం-6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫాం-8 ద్వారా చిరునామా, పేరు మార్పు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి హకీమ్, ఆర్డీవోలు మధుసూధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

రాయికల్, మార్చి 19: అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాయికల్ మండలం అల్లీపూర్, బోర్నపల్లి, ఇటిక్యాల గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇక్కడ ఆర్డీవో మధుసూదన్, డీఈ మిలింద్, తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, తదితరులున్నారు.

వైద్య కళాశాలకు పార్థివదేహం అప్పగింత

జగిత్యాల, మార్చి 19: జిల్లా కేంద్రానికి చెందిన చిట్ల భూమక్క (85) స్వగృహంలో మృతి చెందారు. భూమక్క మరణాంతరం పార్థివదేహం ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కరీంనగర్ జిల్లా నగునూర్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలకు దానం చేస్తానని ఆమె కుమారుడు రవీందర్ అంగీకార పత్రం రాసిచ్చాడు. కాగా, భూమక్క మృతి చెందిన విషయం ప్రతిమ మెడికల్ కళాశాల అధికారులకు సమాచారం అందించారు. కళాశాల నుంచి డాక్టర్లు జగిత్యాలకు చేరుకోగా, కొంత సమయం కావాలని కుటుంబ సభ్యులు కోరారు. అయితే, తల్లి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు వెంటరాగా హిందూ సంప్రదాయం ప్రకారం శ్మశానవాటికకు తీసుకెళ్లి కాష్ఠం మీద పెట్టి రవీందర్‌తో నిప్పు పట్టించి అంత్యక్రియలు నిర్వహించినట్లు చేశారు. అనంతరం మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు. 20 ఏళ్ల వరకు కళాశాలలో భూమక్క పార్థివదేహం ఉంటుందని, కుటుంబ సభ్యులు వచ్చి చూడవచ్చని యాజమాన్యం తెలిపారని చెప్పారు. పుట్టెడు దుఃఖంలోనూ తల్లి పార్థివదేహం వైద్య కళాశాలకు అప్పగించిన రవీందర్‌ను పలువురు అభినందించారు.

లక్ష్మీనరసింహ, వేంకటేశ్వర, రామలింగేశ్వర స్వామి రథోత్సవానికి హాజరైన భక్తులు

ఘనంగా రథోత్సవం

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం లక్ష్మీనరసింహ (ఉగ్ర, యోగ), వేంకటేశ్వర, రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రథాలపై ముగ్గురు స్వాముల ఉత్సవ మూర్తులను ఉంచారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య దేవస్థానం నుంచి నంది చౌరస్తా వరకు రథాలను ఊరేగించారు. భక్తులు దారికి ఇరువైపులా నిల్చొని రథంపై ఉన్న స్వామి వారలను దర్శించుకొని బుకాగుల్లాలు చల్లి భక్తిప్రవత్తులు చాటుకున్నారు. రాత్రి సమయంలో స్వామి వారి చక్రతీర్థం, యోగ నరసింహస్వామి పుష్పయాగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ రవీందర్, ధర్మకర్తలు మహేందర్, వెంకటేశ్, పోచన్న, రవీందర్, పవన్‌కుమార్, మల్లేశ్, శ్రీధర్, సాయికిరణ్, తిరుపతి, గణేశ్‌కుమార్, సౌజన్య, గంగాధర్, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్య , వేద పండితుడు రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దినేశ్, లక్ష్మణ్, రాజేశ్ పాల్గొన్నారు.

-ధర్మపురి, మార్చి 19

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

మేడిపల్లి: వెంకట్రావుపేట జడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న అధికారులు

జగిత్యాల/మేడిపల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్, మార్చి 19: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తహసీల్దార్ రవికిరణ్, ఎంపీడీవోలు పద్మలత, నీరజ సూచించారు. భీమారం మండలం వెంకట్రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జీర్ణ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్ పరీక్ష సామగ్రిని బుధవారం తహసీల్దార్ రవికిరణ్, ఎంపీడీవోలు పద్మలత, నీరజ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఉపాధిహామీ ఈసీ నవీన్, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, కార్యదర్శి ప్రవీణ్, నాయకులు కొత్తపల్లి అజయ్, ఉత్తం అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మాజీ ఎంపీపీ దేవేందర్ పరీక్ష సామగ్రి, హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపతి, విజయలక్ష్మి, స్వామి, రాజేంద్రప్రసాద్, వనిత, భూలక్ష్మి పాల్గొన్నారు. జగిత్యాలలోని ఖాజీపుర జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ఎంఏ రహీం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఏ లతీఫ్, ఎంఏ కుతీబొద్దీన్ ఖలీద్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని కస్తూర్బాలో పదో తరగతి విద్యార్థులకు కానిస్టేబుల్ ఉయ్యాల వెంకటేశ్-అరుణ దంపతులు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు.

పోలీసుల అప్రమత్తత..

- కిడ్నాపర్ల చెర నుంచి బయట పడ్డ విద్యార్థి

పెగడపల్లి, మార్చి 19: పోలీసుల అప్రమత్తతతో కిడ్నాపర్ల చెర నుంచి ఓ విద్యార్థి బయటపడ్డాడు. ఎస్ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన ఐలవేని రంజిత్‌కుమార్ పెగడపల్లి మోడల్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో స్కూల్ నుంచి తన స్నేహితుడు శివరాత్రి శివ బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. మార్గమధ్యంలో బ్రిడ్జి వద్దకు చేరుకోగానే కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లికి చెందిన నవీన్‌కుమార్, ఆరెపెల్లి అనిల్, గసిగంటి వర్ధన్, మైన అజయ్ కారులో వచ్చి, వారి పెంపుడు కుక్కలను రంజిత్‌కుమార్ దొంగిలిచాడనే అనుమానంతో బలవంతంగా ఎక్కించుకొని కరీంనగర్ వైపు వెళ్లారు. శివరాత్రి శివ విషయం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు రంజిత్‌కుమార్ తండ్రి కోటయ్యకు తెలిపాడు. వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అప్రమత్తమై గంట వ్యవధిలోనే కిడ్నాపైన రంజిత్‌కుమార్‌ను కాపాడారు. నలుగురిపై కేసు నమోదు చేసి కారును సీజ్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 19: పట్టణంలో ఇంటింటా తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన ఇంటింటా చెత్త సేకరించే వాహనాల డ్రైవర్లు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెట్‌పల్లిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణు, ముజీబ్, అశోక్, నరేశ్, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన పాఠశాల వార్షికోత్సవం

జగిత్యాల, మార్చి 19: జిల్లా కేంద్రంలోని పురాణిపేటలో గల రవీంద్ర ప్లేస్కూల్ వార్షికోత్సవం రవీంద్ర దర్పణ్-2కే25 పేరిట బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు సుమన్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్‌రావు-రజిత, హరిచరణ్‌రావు-మౌనిక, కిషన్, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

జగిత్యాల టౌన్, మార్చి 19: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు (జనరల్) ముగిసినట్లు ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షల్లో 7163 మందికి గానూ 6929 మంది విద్యార్థులు హాజరుకాగా, 234 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఓల్డ్ బస్టాండ్‌లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ చేస్తూ దొరికినట్లు తెలిపారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

జగిత్యాల టౌన్, మార్చి 19: జిల్లాలోని కస్తూర్బాల్లో పదో తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రాము ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా జెండర్ కో-ఆర్డినేటర్ అనుపమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పసుపు క్వింటాల్ @ రూ.11,088

మెట్‌పల్లి, మార్చి 19: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పసుపు కొమ్ము(కాడి) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.11,018, కనిష్ఠంగా రూ. 6,669, పసుపు మండ (గోళ) గరిష్ఠంగా రూ. 10,211, కనిష్ఠంగా రూ.6,505, పసుపు చూర గరిష్ఠంగా రూ. 10,251, కనిష్ఠంగా రూ. 6,025 పలికింది. బుధవారం 2381 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 27080 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మేడిపల్లి, మార్చి 19: భీమారం మండలం మన్నెగూడెం శివారులోని పల్లగుట్టపై నిర్మిస్తున్న గణపతి, శ్రీరామ, వేణుగోపాలస్వామి, అయ్యప్ప, విఘ్నేశ్వరస్వామి ఆలయాలకు గ్రామానికి చెందిన కటుకం సురేందర్ రూ. 25,116 ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేశ్, మాజీ ఎంపీటీసీ చెన్నమనేని సత్యారావు, సభ్యులు కటుకం రమేశ్, కొండ కిషన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు

కోరుట్ల, మార్చి 19: పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. పట్టణంలోని తాళ్ల చెరువును బుధవారం ఆయన ఆర్డీవో జివాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అమృత్ 2.0లో భాగంగా చేపట్టే పైపులైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని ఆర్డీవో తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికకు ప్రేమ పేరిట వేధింపులు

- ఈనెల 15న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ మృతి

పెగడపల్లి, మార్చి19: ప్రేమ పేరుతో ఇద్దరు ఆకతాయిల వేధింపులు భరించలేక ఓ బాలిక పురుగుల మందు తాగి తనువు చాలించిన ఘటన పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లిలో బుధవారం జరిగింది. ఎస్ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంబద్రునిపల్లి గ్రామానికి చెందిన బాలిక మండలంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. అయితే, రాంబద్రునిపల్లికి చెందిన బాస రాముతోపాటు రంగదామునిపల్లికి చెందిన ఓ బాలుడు ఇద్దరూ కలిసి ప్రేమపేరుతో బాలికను కొంతకాలంగా వేధిస్తున్నారు. ప్రేమించకపోతే గ్రామంలో పరువు తీస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. ఈ క్రమంలో బాలిక ఈనెల 15న ఇంట్లోనే పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తల్లిదండ్రులు గమనించి, జగిత్యాల దవాఖానకు తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్, ఫోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికిరణ్ వివరించారు.

హామీలను నెరవేర్చాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జగిత్యాల టవర్ సర్కిల్, మార్చి 19: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సులోచన, వసంత, ప్రేమల, జీవలక్ష్మి, రాణి, వినీక, జ్యోతి, దివ్య, సరిత పాల్గొన్నారు. అలాగే, కలెక్టరేట్ ఎదుట తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు గౌరవ్వ, జిల్లా కమిటీ సభ్యులు పద్మ, సత్తమ్మ, సుగుణ పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

కోరుట్ల రూరల్, మార్చి 19: యూసుఫ్‌నగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక-సురేశ్‌గౌడ్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తుక్కారాం గౌడ్, ఎంఈవో గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయుడు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్(జగిత్యాల), మార్చి 19: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలో ఎల్లమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి, నారపాక రమేశ్, మాజీ వార్డు సభ్యులు చల్ల లక్ష్మణ్, మల్లేశ్, మేడి గంగారాజం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న, లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ పూజలు

కొడిమ్యాల/ధర్మపురి, మార్చి 19: కొండగట్టు ఆంజనేయస్వామి, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు వేణు, నాయకులు గాజుల మల్లేశం, బొట్ల ప్రసాద్, రవి, పిల్లి శ్రీనివాస్, గాజు భాస్కర్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, సత్యనారాయణ, లవన్, ధర్మపురి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రవీందర్, తదితరులున్నారు.

ఏఐ ద్వారా మెరుగైన విద్యా బోధన

మేడిపల్లి, మార్చి 19: విద్యార్థులకు ఏఐ ద్వారా మెరుగైన విద్యా బోధన అందుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రాజేశ్, ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హమీద్, ప్రధానోపాధ్యాయుడు చంద్రప్రకాశ్, కార్యదర్శి శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతీ మాతకు విద్యార్థుల పూజలు

మారుతీనగర్, మార్చి 19: పదో తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బుధవారం త్రిశక్తి ఆలయంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, చావిడి వద్ద గల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రితో పాటు హాల్‌టికెట్లను ప్రధానోపాధ్యాయురాలు కనకతార అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు వేణు, నంబి రాజేందర్‌శర్మ, విజయ్‌కుమార్, శేషశయన, శ్రీధరస్వామి, సుధాకర్, మనోజ్‌కుమార్, చక్రధర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో అన్యాయం

జగిత్యాల రూరల్, మార్చి 19: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి అరకొరగా నిధులు కేటాయించి, అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు 7.6 శాతం (రూ.23110 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకొందన్నారు.

యాంత్రీకరణ పథకంపై అవగాహన కల్పించాలి

కథలాపూర్, మార్చి 19: గ్రామాల్లో వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై రైతులకు ఏఈవోలు అవగాహన కల్పించాలని ఏవో యోగితా సూచించారు. కథలాపూర్ వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆమె ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు 6, పవర్ స్ప్రేయర్లు 6, రోటవేటర్లు 3, కల్టీవేటర్లు 4 కేటాయించారన్నారు. జిల్లా పరిధిలో ట్రాక్టర్లు 3, పవర్ వీడర్లు 2, స్ట్రా బేలర్లు 2, డ్రోన్ ఒకటి చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఈవోలు శేఖర్, హరీశ్, సంధ్య, మౌనిక, సుష్మశ్రీ పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలి

కోరుట్ల రూరల్, మార్చి 19: రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలను పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని మాదాపూర్, చిన్నమెట్‌పల్లి, పైడిమడుగు గ్రామాల్లో సహకార సంఘాల ఎరువుల గోదాములను బుధవారం ఆయన పరిశీలించారు. మాదాపూర్‌లో ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల అధ్యక్షులు గడ్డం ఆదిరెడ్డి, జగన్‌మోహన్‌రావు, ఏడీఏ రమేశ్, ఏవో నాగమణి, ఏఈవోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూ

కథలాపూర్, మార్చి 19: కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్ల కోసం లబ్ధిదారుల ఎంపికకు బుధవారం మండలాధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 12 మంది దివ్యాంగులు స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోగా, 10 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మణెమ్మ, ఎంపీడీవో శంకర్, ఏపీఎం నరహరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమదీబేగం పాల్గొన్నారు.

రథోత్సవంలో జేబు దొంగల చేతివాటం

ధర్మపురి, మార్చి 19: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన రథోత్సవంలో జేబుదొంగలు చేతివాటం ప్రదర్శించారు. రథోత్సవం ముగిసిన తర్వాత స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయంలోకి తీసుకెళ్తుండగా భక్తులు ప్రసాదం కోసం నిల్చొని ఉన్నారు. అయితే అక్కడే తచ్చాడుతున్న జేబు దొంగ ఓ భక్తుడి జేబులో చేయి పెడుతుండగా.. అక్కడే ఉన్న గొల్